'గృహ లక్ష్మి' పథకంలో రేషన్ కార్డు నిబంధనను సడలించండి.

ప్రభుత్వానికి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ వినతి

చిగురుమామిడి (వాయిస్ టుడ): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమం గృహ లక్ష్మి పథకంలో ఆహార భద్రత కార్డు తప్పనిసరి అనే నిబంధనను సడలించాలని ప్రజావాణిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ నిర్మించుకోవడానికి గృహలక్ష్మి పథకంతో 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయమంచిందించడం సర్వత్రా హర్షణీయమన్నారు. దరఖాస్తు దారులు ఆహార భద్రతా కార్డు కలిగి ఉండాలనే నిబంధన ఉండడం మూలంగా చాల మంది నిరుపేదలకు ఈ పథకం వర్తించడం లేదన్నారు. గత 5,6 సంవత్సరాలలో అర్హులైన అందరికి నిరంతరంగా రేషన్ కార్డులు జారీ చేయుటలో జాప్యం జరిగింది. దారిద్ర రేఖకు దిగువ నుండి పూర్తి అర్హత కలిగిన కుటుంబాలకు రేషన్ కార్డులు అందుబాటులోకి రాలేదన్నారు. అంతేగాక దరఖాస్తు దారులు మహిళల పేరున మాత్రమే అప్లై చేసుకోవాలి కాబట్టి కొత్తగా గత 5, 6 సంవత్సరాల నుండి కొత్తగా పెళ్ళై అత్తారింటికి వచ్చిన మహిళలకు రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులు జరుగ లేదన్నారు. మరియు ఒకే కార్డులో నమోదైన కొడుకులకు పెళ్లిళ్లు అవడం మూలాన వేరు వేరు కుటుంబాలుగా బ్రతుకుతున్నప్పటికీ వేరు వేరు రేషన్ కార్డులు జారీ చేయ బడలేదన్నారు. ఈ కారణాల వల్ల గృహలక్ష్మి పథకానికి పూర్తి అర్హతలు ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని కారణంగా నిరుపేద కుటుంబాలు అప్లై చేసుకోలేకపోతున్నారు. అర్హులైన పేద కుటుంబాలకు లబ్ది జరుగుటకు గాను ఆహార భద్రత కార్డు తప్పనిసరిగా ఉండాలనే నిబంధనను సడలించి, రేషన్ కార్డు లేని వారికి ఆదాయ ధృవీకరణ పత్రముతో అర్హులుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విన్నవించారు.

పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ.చల్లా ప్రవీణ్ కుమార్

నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) రిపోర్టర్ సతీష్ ఆగస్టు 14 సోమవారం స్థానిక పోలీసు కార్యలములో ఎస్పీ గారి అధ్వర్యంలో ప్రజా పిర్యాదుల విభాగం నిర్వహించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జిలను సమర్పించారు, వారికి అప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మాట్లాడుతూ ప్రతి పోలీసు స్టేషన్ లో ప్రజా పిర్యాదుల విబాగంలో తాగునీటి సౌకర్యం ఉన్నాయని, పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడానికి వచ్చే బాదితులకు ఆప్యాయంగా పలకరించలని సుచించారు. రాత్రి సమయంలో గస్తీతో పటు పెట్రోలింగ్, వాహనాలను తనిఖీలు చేస్తూ చురుకుగా పని చేయాలన్నారు, పోలీసులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని అన్నారు. అనుమానాస్పదంగా వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబదిత పోలీసు స్టేషన్ ఎస్.ఐ.లేద సి.ఐ.ల ఫోన్ చేయాలి లేదా జిల్లా వాట్సప్ నెం.8712659599కు సమాచారం తెలియజేయాలని కోరారు.

గ్రంథాలయం ఏర్పాటు కొరకు తీర్మాన పత్రంను గ్రంథాలయ చైర్మన్ కు అందజేసిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి

చిగురుమామిడి (వాయిస్ టుడే): చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో నూతన గ్రంథాలయం ఏర్పాటు కొరకు గ్రామసభలో గ్రామ సర్పంచ్ అందే స్వరూప గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటు కొరకు ఒక రూమును కేటాయిస్తూ గ్రామసభ తీర్మాన పత్రం లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి కి ఇటీవల అందజేయడం జరిగింది. గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసిన కాపీని సోమవారం రోజున కరీంనగర్ గ్రంథాలయ జిల్లా కార్యాలయంలో చైర్మన్ అనిల్ గౌడ్ కు లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్, ప్రణాళిక సంఘం బోర్డు ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, గ్రంథాలయ చైర్మన్ అనిల్ గౌడ్ కు మా గ్రామంలో గ్రంథాలయం కావాలి అని యువసేన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదే రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు గ్రామ పెద్దలు కోరగా మీ గ్రామానికి గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో గ్రంథాలయం కొరకు గ్రామసభ తీర్మానం తో పాటు రూమ్ కేటాయించి వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపిన గ్రంథాలయ చైర్మన్ అనిల్ గౌడ్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ లకు గ్రామ ప్రజల తరపున లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ఉమ్మడి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులు మొహమ్మద్ రఫీ సున్నాఈల భరత్ అనిల్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 14(వాయిస్ టుడే) ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు జె.అరుణ శ్రీ,, శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 45 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 16 దరఖాస్తులు, మొత్తం 61 దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. మంథని మండలం ఆరెంధ మల్లారం గ్రామానికి చెందిన జక్కుల కిష్టక్క తనకు సదరం సర్టిఫికెట్ లో 52 శాతం అంగవైకల్యం ఉందని వచ్చిందని దివ్యంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన ఎడ్ల అబ్రహంకు దివ్యాంగుల కోటాలో మోటర్ బ్యాటరీ బండి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖనిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన ఎం. లక్ష్మణ్ నిరుపేద ఎస్సీ కుటుంబానికి చెందిన తనకు దళిత బంధు పథకం కింద కిరాణా షాపు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈ.డి.-ఎస్.సి. కార్పొరేషన్ కు రాస్తూ క్షేత్రస్థాయి విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

సంక్షేమానికి స్వర్ణయుగం

కామారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 14 (వాయిస్ టుడే) కామారెడ్డి, ఎల్లారెడ్డి మునిసిపాలిటీ పరిధిలో సుమారు రూ. 60 కోట్ల వ్యయం గల పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు, రహదారుల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు.ఎల్లారెడ్డి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. సమాజంలో ఏ పేదవర్గాన్ని వదిలిపెట్టకుండా బాగుచేస్తామని అన్నారు. బిసి,ఎంబీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అర్హులైన ప్రతి వ్యక్తికీ ఆర్థిక సాయం అందేవరకు నిరంతర ప్రక్రియగా ఈ పథకం కొనసాగుతుందని అన్నారు. 9 ఏండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం సంక్షేమంలో స్వర్ణయుగం వచ్చిందని అన్నారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 1,03,348 మంది రైతులకు రైతుబంధు, రైతు భీమా క్రింద 2,043 మందికి ఆర్థిక సాయం అందించమన్నారు. కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ క్రింద 7,193 మందికి ఆర్థిక సాయం అందించా మన్నారు. గృహలక్ష్మి పథకం క్రింద 3 వేలకు అదనంగా మరో 3 వేల మందికి ఆర్థిక సహాయానికి తన వంతు సహకారామందిస్తానని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని మునిసిపాలిటీల్లో రహదారులు, బ్రిడ్జిల నిర్మాణాలు, పురపాలిక అభివృద్ధికి రూ. 20 కోట్ల 31 లక్షలు, గ్రామ పంచాయతీల అభివృద్ధికిరూ. 25 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జి.ఓ. జారీ చేశామని మంత్రి వెల్లడించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తున్నందని చెప్పారు. దేశ చరిత్రలో బీడీ కార్మికులకు ఆసరా పింఛనులు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు తమ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. నాడు దుర్భిక్షం-నేడు పచ్చని పొలాలతో ఏడాదిలో 3 పంటలకు నీలందించాలని ప్రభుత్వం సంకల్పిస్తుంటే కాంగ్రెస్ రాబందులు 50 ఏళ్ల పాలనలో ఆ ఆలోచన రాకపోగా 3 గంటల విద్యుత్ సరిపోతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం మతం పేర మంట పెడుతున్నాడని ఎద్దేవా చేశారు. కె .సి.ఆర్. లాంటి నాయకున్ని మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, యెల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్, ఎంపీ బిబి పాటిల్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శోభ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీధర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్, కామారెడ్డి, ఎల్లారెడ్డి మునిసిపల్ చైర్మన్లు జాహ్నవి, సత్యనారాయణ అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చింతిర్యాలలో కొనసాగుతున్న హెల్త్ క్యాంప్

అశ్వాపురం, ఆగస్టు 14: (వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని చింతిర్యాల కాలనీలో సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష ఆదేశాల మేరకు ఆరో రోజు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నాలుగు టీములుగా కేటాయించి గ్రామంలోని 235 కుటుంబాలకు గాను ప్రతి టీం కి 60 కుటుంబాలను కేటాయించి ప్రతి ఇంటిని పరిశీలించి, రాపిడ్ ఫీవర్ సర్వే, డ్రై డేల ను నిర్వహించారు. ప్రతి ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించారు. ఇంటింటి సర్వేలో భాగంగా 80 మంది నుండి రక్త నమూనాలను సేకరించి సిబిపి టెస్ట్ కోసం అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల ప్రకారం గ్రామంలో 24/7 వైద్య శిబిరం కొనసాగుతుందని వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమలను అరికట్టవచ్చని, ప్రతి ఒక్కరు కాసి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వైద్య అధికారి డాక్టర్ శివకుమార్, ఏఎమ్ఓ గొంది వెంకటేశ్వర్లు, అరుణ్ బాబు, కాంతమ్మ, ప్రాథమిక ఆశలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలి

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంకీర్తన

అశ్వాపురం, ఆగస్టు 14: (వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని గ్రామీణ వైద్యులు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని, గ్లూకోజ్ బాటిల్స్, రక్త పరీక్ష లాంటివి చేయకూడదని, పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంకీర్తన అన్నారు. సోమవారం ఆమె స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల గ్రామీణ వైద్యుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. గ్రామీణ వైద్యులు వృత్తిపరమైన సర్టిఫికెట్లు ప్రాథమిక చికిత్స కేంద్రాలలో ఉంచుకోవాలన్నారు. గ్రామాలలో జ్వరంతో వచ్చే పేషెంట్లు ను ఎటువంటి చికిత్స చేయకుండా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫరీ చేయాలన్నారు. పేషంట్ల వివరాలు ఎప్పటికప్పుడు ఓపి బుక్ లో నమోదు చేసుకోవాలని, ఉన్నతాధికారులు తనిఖీలకు వచ్చే సమయంలో అన్ని రికార్డులు, వివరాలు ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిమితికి మించి వైద్యం చేసినా, అబార్షన్ చేసినా, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు అర్జున్, నాగరాజు, శివ, బోస్, అప్పారావు, అనిశెట్టి రవి, వంశీ, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ప్రజలు

కామారెడ్డి పట్టణం, ఆగస్టు 14 (వాయిస్ టుడే) కేటీఆర్ సోమవారం కామారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినందుకు కామారెడ్డి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా రైతు బంధు కమిటీ డైరెక్టర్ బైండ్ల సుదర్శన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన లో తెలంగాణ రాష్ట్రం ప్రపంచపటంలోని ముందు వరుసలో ఉంటుందని, ఏ రాష్ట్రంలో లేనటువంటి రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి తదితర ఏ పథకాలైన, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగులకు సైతం ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించే దశగా టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని ముందు వరుసలో తీసుకెళ్తున్న గంప గోవర్ధన్ సారథ్యంలో నేడు జిల్లాలో పలు అభివృద్ధికి కార్యక్రమాలను చేపట్టిన కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో బిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్రబోయిన బాలకిషన్, సాకలి సిద్దరాములు, జీవన్ రెడ్డి, మురళి, మాజీ సర్పంచ్ భూపతి, డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు14(వాయిస్ టుడే) నేషనల్ హెల్త్ మిషన్ లో గత పద్దెనిమిది సంవత్సరాలుగా వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు సబ్ సెంటర్లలో పనిచేస్తున్నటువంటి రెండవ ఏఎన్ఎం లను ఈసీ ఏఎన్ఎం లను వారధి ఏఎన్ఎం లను ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రెగ్యులర్ చేసి ఏఎన్ఎంల నోటిఫికేషన్ వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేస్తూ గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు సమ్మెలో భాగంగా సోమవారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినోద్ పత్రం అందజేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాల్ని చేపట్టారు ఈ సందర్భంగా పలువురు సెకండ్ ఏఎన్ఎంలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానమే అనేది ఉండదని అందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి ఇంతవరకు రెగ్యులర్ చేయలేదన్నారు,రెగ్యులర్ వాళ్లు చేసే సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా మాతో వెట్టి చాకిరి చేపిస్తున్నారని వివిధ ఆన్లైన్ల పనులు తమతో చేపిస్తూ చివరికి పరీక్షల డ్యూటీలు కూడా తమకే వేస్తున్నారని ఆరోపించారు పై అధికారుల వేధింపులు కూడా మాపై తప్పడం లేదని పేర్కొన్నారు ఎన్నో సంవత్సరాలుగా తమను రెగ్యులర్ చేయాలని సీఎం కేసీఆర్ కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు వినతి పత్రాలు అందించినామని తెలిపారు అయినా ఇప్పటివరకు తమను రెగ్యులర్ చేయకపోవడంతో ఈనెల ఐదవ తేదీ నుండి పదహారవ తేదీ వరకు సమ్మె నోటీసు ఇచ్చి వివిధ రకాల ఆందోళన కార్యక్రమాలతో సమ్మె చేయడం జరుగుతుందన్నారు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని లేనియెడల రానున్న రోజులలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు స్వరూప రాణి వీణ శారద కవిత రమాదేవి రజిత రాజేశ్వరి భూలక్ష్మి పద్మాంజలి అరుణ తదితరులు పాల్గొన్నారు..

కోదాడ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

జన్మదినం సందర్భంగా ఆశీస్సులు అందించిన వారందరికీ ధన్యవాదాలు

కోదాడ, (వాయిస్ టుడే ప్రతినిధి) నా జన్మదినం సందర్భంగా ఆశీస్సులు అందించిన కోదాడ నియోజకవర్గ ప్రజానీకానికి జన్మజన్మల రుణపడి ఉంటానని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపుకారంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... నియోజకవర్గ వ్యాప్తంగా అన్నదానాలు మొక్కలు నాటే కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు వైద్యశాలల్లో పండ్లు పంపిణీ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తనపై అభిమానాన్ని చాటుతూ కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక వందనాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు చూపిన అభిమానానికి తన జన్మ సార్థకమైందన్నారు. నియోజకవర్గ ప్రజలకు తనకున్న బంధం పేగు బంధం కంటే ఎక్కువగా ఉందని ఆనంద భాష్పాలు కార్చారు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అన్నివేళలా ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు ప్రజల కోసం నిరంతరం దేశ సరిహద్దుల్లో సైనికుని మాదిరిగా కాపలా కాస్తానన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ.. పాల్పంచుకుంటూ అండగా నిలబడతానని అందరి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ప్రజలే కుటుంబంగా భావించి జీవిస్తానని చెప్పారు.

సైనిక్ స్కూల్‌లో లైంగిక వేధింపులు

సందర్శించి కేసు పెట్టిన (బి ఎస్ పి) పార్టీ

బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

మేడిపల్లి, ఆగస్ట్ 14 (వాయిస్ టుడే) : సైనిక్ స్కూల్లో విద్యార్థులను OSD లైంగికంగా వేదిస్తున్న విషయమై స్పోర్ట్స్ స్కూల్ ని సందర్శించి శామీర్ పేట్ PS లో కేసు పెట్టడం జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ అసెంబ్లీ పరిధిలోని షామీర్పేట్ మండలంలో హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్లో విద్యార్థులను OSD లైంగికంగా వేధిస్తున్న విషయాన్ని తెలుసుకున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా నాయకులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితా రెడ్డి, సౌత్ జోన్ మహిళా కన్వీనర్ పుట్టల శైలజ,నల్గొండ మహబూబ్ నగర్ కన్వీనర్ కవిత, జోనల్ కన్వీనర్ ఎలిజబెత్, సికింద్రాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ చైతన్య సింగ్, జోనల్ కన్వీనర్ ప్రవీణ,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల అంబేద్కర్,మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు చీర్యల జంగయ్య, ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు స్కూలు దగ్గరకు వెళ్ళి బాధితుల వివరాలు తెలిలుసుకొనెందుకు స్కూల్ లొకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని

అనుమతి లేదని చెప్పారు,ఈ సందర్భంగా లోపలికి అనుమతించాలని పోలీసులతో వాగ్వాదం జరిగింది, బాధిత విద్యార్థి తరపున బీఎస్పీ మహిళ వింగ్ మేడ్చల్ జిల్లా కమిటీ శామిర్పెట్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసి విద్యావ్యవస్థ పై కనీస పరిజ్ఞానం లేని వారిని విద్యాశాఖ మంత్రి చేయడం వల్లనే ఇంకా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు.హాకింపెట్ స్పోర్ట్స్ స్కూల్ లో విద్యార్థులను లైంగికంగా వేధించిన %ూాణ% హరికృష్ణను వెంటనే అరెస్టు చేసి పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వార విచారణ జరిపి కఠిన శిక్ష పడే విదంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.9 సంవత్సరాలు గురుకులాల సెక్రెటరీగా Dr. RS ప్రవీణ్ కుమార్ IPS. పనిచేసిన కాలంలో ఎక్కడ ఒక చిన్న ఘటన జరగలేదని.దేశంలో ఎక్కడ లేని విధంగా సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ నీ తీర్చిదిద్దారని అందులో భాగంగానే ప్రపంచంలో అత్యంత పిన్న వయసులోనే ఎవరెస్ట్ శిఖరం అదొరిహించిన మారుమూల ప్రాంతాల గిరిజన బిడ్డలైన మాలావత్ పూర్ణ, ఆనంద్ లాంటి గొప్ప విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆర్ఎస్పీ గారిది అని, అలాంటి స్కూల్స్ ను ఈ రోజు పట్టించుకోకుండా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని స్కూళ్ళలో ప్రతీ రోజూ ఒక బాధాకరమైన ద్రిగ్భాంతికరా సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వెంటనే స్పోర్ట్ స్కూల్ %ూాణ% హరికృష్ణ పై చటపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్పోర్ట్స్ మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ ఈ విషయంలో బాధ్యతా తీసుకొని నిందితుడిపై తక్షణమే కేసు నమోదు చేపించి తన చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు.